టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ 94.31శాతం

- జిల్లాలో ప్రశాంతంగా ఓటింగ్
- మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు
- 1,002 మందికి ఓటు హక్కు వినియోగించుకున్న 945 మంది
- పలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 27: వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 12 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. జిల్లాలో ఉన్న 1,002 మంది ఓటర్లకుగాను 945 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో 614 మంది మహిళా ఓటర్లు, 314 మంది పురుష ఓటర్లు ఉండగా, ఇందులో 584 మంది మహిళా ఓటర్లు, 361 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ 94.31శాతం నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతోపాటు లింగాల ఘనపురం పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేశారు. జనగామ పట్టణంలో 94.13శాతం, పాలకుర్తి 89.29, దేవరుప్పుల 98.08, కొడకండ్ల 96.88, తరిగొప్పుల, జఫర్‌గఢ్‌లో వంద శాతం చొప్పున, బచ్చన్నపేట 87.14, స్టేషన్ ఘన్‌పూర్ 98.51, నర్మెట 96.77, రఘునాథపల్లి 97.87, లింగాల ఘన్‌పూర్ 93.62, చిల్పూరు 93.75 పోలింగ్ చొప్పున మొత్తం 94.31 పోలింగ్ శాతం నమోదైంది. పోలింగ్ ముగిసిన తర్వాత 12 పోలింగ్ కేంద్రాలకు చెందిన బ్యాలెట్ బాక్సులను పటిష్టమైన బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి ఎన్నికల సిబ్బంది తరలివెళ్లారు.

నమస్తే, నెట్‌వర్క్: లింగాలఘనపురం హైస్కూల్, దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఓటింగ్ తీరు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ పాలకుర్తి జడ్పీ స్కూల్, రఘునాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జఫర్‌గఢ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్డీవో డీఎస్ వెంకన్న చిల్పూరు ప్రభుత్వ పాఠశాల, జఫర్‌గఢ్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య కొడకండ్ల జడ్పీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఓటింగ్ సరళిని అడిషనల్‌తోపాటు ఆర్డీవో డీఎస్ వెంకన్న పరిశీలించారు.

దేవరుప్పుల: పోలింగ్ కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తి: పోలింగ్ సెంటర్‌లో డీసీపీ రాజమహేంద్రనాయక్

నర్మెట: ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు

లారీ ఢీకొని భార్యాభర్తల దుర్మరణం

- బతుకుదెరువు కోసం వెళ్లి వస్తుండగా మల్లంపల్లి వద్ద ఘటన
- మృతులు బుధరావుపేట వాసులు

ఘటనా స్థలంలో లారీ కింద పడి నుజ్జునుజ్జయిన బైక్, (ఇన్‌సెట్‌లో) మహమూద్(ఫైల్)

ములుగురూరల్/ఖానాపురం, ఫిబ్రవరి 27: లారీ ఢీకొని దంపతులు మృతిచెందిన ఘటన ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రం శివారులో గురువారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేటకు చెందిన దంపతులు ఎండీ మహమూద్(58), షహీనా (45) పొట్టకూటి కోసం ఆదిలాబాద్ జిల్లా ఆసీఫాబాద్‌లో పని నిమిత్తం వెళ్లారు. గురువారం స్వగ్రామమైన బుధరావుపేటకు మహమూద్ తన ఎక్సెల్ బండిపై భార్య షహీనను తీసుకొని వస్తున్నాడు. మల్లంపల్లి క్రాస్ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న లారీ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న ములుగు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

బుధరావుపేటలో విషాదం

ములుగు జిల్లా మల్లంపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధరావుపేటకు చెందిన షేక్ మహమూద్, షహీనా దంపతులు మృత్యువాత పడడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వీరు బతుకుదెరువు నిమిత్తం ఊరూరు తిరుగుతూ రెడీమేడ్ బట్టల వ్యాపారం చేసుకుంటున్నారు. కొద్దో గొప్పో కూటబెట్టుకుని తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా లారీ ఢీకొట్టడంతో దంపతులిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా, ఒక కుమారుడు, కుమార్తెకు మాత్రమే వివాహాలు జరిగాయి. తల్లిదండ్రుల మృతితో కుటుంబం వీధిన పడినట్లయిందని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, షేక్ మౌలానా కోరారు.

క్యాన్ వాటర్‌కు రూ.5,500

- వేలంలో అధికంగా పాడి తొలి వాటర్‌క్యాన్ దక్కించుకున్న గ్రామస్తుడు
- కొత్తపల్లిలో 'బాల వికాస' ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

వేలంలో తొలి వాటర్ క్యాన్‌ను దక్కించుకున్న ముక్కెర రవి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 27 : మండలంలోని కొత్తపల్లిలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ గురువారం ప్రారంభించారు. తొలివాటర్ క్యాన్‌కు వేలం నిర్వహించగా గ్రామస్తుడు ముక్కెర రవి రూ.5,500కు పాడి దక్కించుకున్నాడు. మండలంలోని కొత్తపల్లిలో గతంలో ఉన్న వాటర్‌ప్లాంట్ పాడైపోగా, బిల్డింగ్ శిథిలావస్థకు చేరింది. దీంతో గ్రామానికి చెందిన కొందరు దాతల సహకారంతో నూతన భవనం నిర్మించారు. సభ్యత్వానికి ఒకరికి రూ.400 చొప్పున 266 మంది నుంచి రూ.లక్షా 6వేల 400 సమకూరాయి. మిగతా డబ్బులు కెనడాకు చెందిన మార్షల్ లూసి సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గురువారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. మొదటి వాటర్ క్యాన్‌కు బాలవికాస సంస్థ వారు వేలం నిర్వహించారు. ఐదుగురు వేలం పాటలో పాల్గొనగా ముక్కెర రవి రూ.5,500కు పాడి సొంతం చేసుకున్నారు. వేలం పాటలో డిపాజిట్లతో వచ్చిన రూ.17,500ను వాటర్ ప్లాంట్ నిర్వహణకు కేటాయించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవింద్ ఆనందం, మాజీ ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కీసర ముత్యంరెడ్డి, గంగుల మధూకర్‌రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, నర్సింహచారి, చెవుల యాదగిరి, గోవిందు రాజు, బూరు నరేందర్, నర్మద, బాలవికాస స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలమోహన్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ మధు, విమల్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బాల వికాస సంస్థ సభ్యులు

అన్నదానం మహాదానం

జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 27: అన్ని దానాలకంటే అన్నదానం గొప్పదని జనగామ సీఐ ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహదేవ స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అన్ని దానాల కంటే అన్నదానం చేస్తే ఎంతో శుభం కలుగుతుందన్నారు. పది మందికి అన్నం పెట్టడాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ రేణుక ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ మోసీన్, ఎస్సై నరేశ్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, చిరంజీవులు, పోషనాథం, బాలరాజు, లింగయ్య, సునీత, రమ, శ్రీలక్ష్మి, మంజుల, వరలక్ష్మి, రాధ, మహేశ్వరీ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: తమ్మడపల్లి(జీ)లో అన్నదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్, తమ్మడపల్లి(జీ)లో..

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లి(జీ) గ్రామంలో గురువారం వేర్వేరుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జఫర్‌గఢ్‌లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా, తమ్మడపల్లి(జీ)లో 2003–2004 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించారు. నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 27: మండలంలోని కొడవటూరులో సిద్ధేశ్వరస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలు ముగిశాయి. తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం రాత్రి శివకల్యాణం జరగ్గా, అర్ధరాత్రి లింగోద్భవ పూజ నిర్వహించారు. తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం జరిగింది. ఆలయ ఈవో వంశీ, ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ, పాలకమండలి డైరెక్టర్లు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో మృతిచెందిన ఎద్దు వద్ద రైతు

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 27 : మండలంలోని తిమ్మాపూర్‌లో గాదె నాగయ్యకు చెందిన దుక్కిటెద్దు విద్యుదాఘాతంతో గురువారం మృతిచెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిమ్మాపూర్ శివారులోని వ్యయసాయబావి వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఎద్దు మేతకు వెళ్లింది. ఈ క్రమంలో విద్యుత్ వైర్లకు తాకడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు రూ.50వేలు విలువైన ఎద్దు మృత్యువాత పడినట్లు రైతు వాపోయాడు.

ఆస్తి పన్ను చెల్లించిన దుకాణదారుడికి రశీదు అందజేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 27 : ఆస్తి పన్ను వసూళ్లలో మరింత వేగం పెంచాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని వస్త్ర వాణిజ్య దుకాణాల్లో మున్సిపల్ అధికారులు చేపట్టిన ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆస్తి పన్ను పూర్తిగా చెల్లించిన ఓ వస్త్ర దుకాణదారుడికి కలెక్టర్ చేతులమీదుగా రశీదు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో 95శాతం పన్ను వసూళ్లు పూర్తి కాగా, పట్టణ పరిధిలో ఇప్పటివరకు 44శాతం మాత్రమే వసూళ్లు పూర్తయినట్లు తెలిపారు. మార్చి 31వ తేదీలోగా ఆస్తి పన్ను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. వసూళ్ల కోసం మున్సిపల్ పరిధిలోని 30వార్డుల్లో యాక్షన్ టీమ్, స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పన్ను చెల్లింపు అనేది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదని, పట్టణ అభివృద్ధికి ఇది చాలా కీలకమని తెలిపారు. అభివృద్ధికి నిధులు సమకూరాలంటే, పౌరులు సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఉద్యోగులు నోముల నర్సింహులు, కన్నారపు కృష్ణవాసు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ శివారులో పొదల్లోకి వెళ్లిన పల్లె వెలుగు బస్సు

పొదల్లోకి వెళ్లిన పల్లె వెలుగు బస్సు

ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 27 : హనుమకొండ నుంచి పాలకుర్తికి వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అదుపు తప్పి పొదల్లోకి వెళ్లిన ఘటన స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ టు సిద్దిపేట రూట్‌లో నడిచే వరంగల్–1 డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సును శివరాత్రి పర్వదినం సందర్భంగా పాలకుర్తికి స్పెషల్ బస్సుగా ఆర్టీసీ అధికారులు గురు, శుక్రవారాలు నడిపారు. కాగా గురువారం ఉదయం సుమారు 6.30గంటల ప్రాంతంలో పాలకుర్తికి వస్తుండగా చిన్నపెండ్యాల, స్టేషన్‌ఘన్‌పూర్ మధ్య జాతీయరహదారిపై ముందు బైక్‌ను తప్పించే క్రమంలో పొదల్లోకి వెళ్లింది. దీంతో బస్సులోని ప్రయాణికుల్లో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

మెడికల్ షాపులో తనిఖీలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ

అల్లోపతి మందుల కంపెనీపై క్రిమినల్ కేసు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 27: జిల్లా కేంద్రంలోని పలు ఔషధ దుకాణాలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏలె బాలకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక స్వర్ణ కళా మందిర్ రోడ్డులో ఉన్న పాండు ఏజెన్సీస్‌లో ఇండోర్‌కు చెందిన ఎమ్మోన్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన ఐ కేర్ ఐ క్యాప్సుల్స్ 200 ఎంజీ డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్‌ను పట్టుకున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. అభ్యంతరకరమైన ప్రకటనలతో 1954 యాక్ట్‌ను ఉల్లంఘించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్న సదరు కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కంటి జబ్బు నివారణకు సొంత వైద్యం చేసుకునేలా మందులు తయారు చేసినందున, అది ప్రజల ఆరోగ్యానికి ఇది హానికరమవుతుందనే కారణంతో కంపెనీపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

నీటితో చేను తడుపుతున్న రైతు దాసునాయక్

శనగ చేనుకు కిరాయి ట్యాంకర్‌తో నీరు

పంటను కాపాడుకునేందుకు రైతు దాసునాయక్ కష్టాలు

పర్వతగిరి, ఫిబ్రవరి 27 : మండలంలోని రావూరు శివారు సీత్యా తండాలో రైతు రమావత్ దాసునాయక్ కిరాయి ట్యాంకర్‌తో సాగునీరు తెచ్చి తన శనగచేను కాపాడుకుంటున్నాడు. దిగుబడి వచ్చే క్రమంలో నీటిసౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీటిని కిరాయి ట్యాంకర్‌లో తీసుకొచ్చి చేను పీకడానికి తడుపుతున్నట్లు రైతు చెప్పాడు. తన పంట చేను పక్క నుంచే ఎస్సారెస్పీ కెనాల్ ఉన్నా నీటి సౌకర్యం లేదని విచారం వ్యక్తం చేశాడు. ఇలాంటి దౌర్భాగ్యమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. బోర్లు, వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి రైతు బలి

స్టార్టర్ సరిచేస్తుండగా విద్యుదాఘాతం

వెంకటేశ్వర్లు(ఫైల్)

వర్ధన్నపేట, ఫిబ్రవరి 27 : విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి రైతు బలైన ఘటన మండలంలోని ల్యాబర్తిలో గురువారం జరిగింది. గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బల్గూరి వెంకటేశ్వర్లు(51) యాసంగిలో వరి సాగు చేస్తున్నాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆన్ ఆఫ్ సిస్టమ్ సరిగా లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మోటర్లు సరిగా నడవకపోవడంతో పొలం ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో వెంకటేశ్వర్లు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య కారణంగా మోటర్ సార్టర్‌లో కూడా ఇబ్బంది ఏర్పడింది. గురువారం ఉదయం పొలానికి నీరు పారించేందుకు వెళ్లిన వెంకటేశ్వర్లు స్టార్టర్ వద్ద ఏర్పడిన సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా కరెంటు షాక్‌కు గురై పొలంలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టుపక్కల రైతులు విషయాన్ని గుర్తించి అతని కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య శ్రీదేవి, కూతురు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

PASSPORT MISSING

I, Mohammed Anwer S/o Late Yakub Ali, R/o H.No. 2-9-1232, Waddepally, Hanumakonda Dist. I lost my Passport. Passport No. H0389081 While Travelling by Bike from Waddepally to Subedari. So if found Please let me know Contact Cell: 7330516331.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల: పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల/ కొడకండ్ల, ఫిబ్రవరి 27: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేవరుప్పుల మండలం ధర్మాపురంలో బీఆర్ఎస్ నాయకుడు చిత్తలూరి మల్లయ్య తల్లి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మల్లయ్య తోపాటు అనిల్, నాగన్న, భాస్కర్‌ను పరామర్శించారు. ఇదే గ్రామంలో బద్ది పోచమ్మ ఉత్సవాలు జరుపుకుంటుండగా బోనాల పండుగలో పాల్గొన్న ఎర్రబెల్లి బోనం ఎత్తుకున్నారు. చినమడూరులో బీఆర్ఎస్ కార్యకర్త గజ్జెల రాములు పక్షవాతంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ కార్యకర్త మొగుళ్ల కొండయ్య, కంకటి బాలమణి, రాంపల్లి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శించారు. సింగరాజుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు కొమ్ము రాములు తల్లి కొమ్ము వెంకటమ్మ అనార్యోగంతో గురువారం మృతిచెందగా ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, కత్తుల సోమిరెడ్డి, కుతాటి నర్సింహులు, ఎల్లప్ప, అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, లవుడ్యా ఉపేందర్, గొడుగు మల్లికార్జున్, మేడ సోమనర్సయ్య, వంగ వెంకటేశ్వర్లు, బాషిపాక సోమయ్య, జనగామ సంతోష్, ముసిగుంపుల కృష్ణమూర్తి, వంట అర్జున్ పాల్గొన్నారు.

లక్ష్మక్కపల్లిలో..

కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జంపాల మురళి అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆ గ్రామానికి వెళ్లి మృతుడి భౌతిక ఖాయంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, రైతుబంధు మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, నియోజక వర్గ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీష్, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి, కటూరి కృష్ణమూర్తి, సంపత్‌రావు, కొమురయ్య పాల్గొన్నారు.

ఓనమాలు దిద్దిన బడి సేవలో..

- విరమణ వయసు అప్పట్లో మూడేళ్లు పెంచిన కేసీఆర్
- 317 జీవోతో సొంతూరు ఇప్పగూడెంకు బదిలీ
- ప్రధానోపాధ్యాయుడిగా వచ్చిన మల్లారెడ్డి
- అదృష్టంగా భావించి పాఠశాల అభివృద్ధి
- ఈ నెల 28న ఉద్యోగ విరమణ

ఇప్పగూడెంలోని జిల్లా పరిషత్ పాఠశాల

బోధిస్తున్న ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 27: ఎవరైనా సొంత మండలంలో ఉద్యోగం చేస్తే ఎంతో సంతోష పడుతుంటారు. నాడు పలక, బలపం పట్టి ఓనమాలు దిద్దిన.. పదో తరగతి వరకు చదివిన పాఠశాలలో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తే ఆ ఆనందానికి అవధులు ఉండవు. ఇంతటి అదృష్టాన్ని మండలంలోని ఇప్పగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వట్టే మల్లారెడ్డి పొందారు. పాఠశాలపై ప్రేమతో ఎంతో అభివృద్ధి చేసిన ఆయన ఈ నెల 28న ఉద్యోగ విరమణ చేయనున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెంకు చెందిన వట్టే నర్సింహారెడ్డి–కమలమ్మ దంపతుల కుమారుడు వట్టే మల్లారెడ్డి. స్థానిక పాఠశాలలో 1969లో చేరి ఓనమాలు దిద్దారు. ఇక్కడే 1978లో పదో తరగతి పూర్తి చేశారు. జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, ఏబీవీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. ఎంఏ, బీఈడీ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి, 1989లో ఎల్ఎఫ్ఎం కింద ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.

317జీవోతో దక్కిన అవకాశం

ఉపాధ్యాయ వృత్తిలో జరిగే బదిలీల్లో ఎక్కడెక్కడో విధులు నిర్వహించాల్సి వస్తుంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా అప్పట్లో ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయసు మూడేళ్లు పెంచారు. దీంతోపాటు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీవో కారణంగా సొంతూరులోని పాఠశాలకు బదిలీ అయ్యారు. 317 జీవోతో చాలామంది సొంత జిల్లాకో, సొంత మండలానికో బదిలీ కాగా, ఈయన్ను సొంతూరిలోని పాఠశాలకు వచ్చే అదృష్టం వరించింది. ప్రస్తుతం ఇదే ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లిష్, సోషల్ సబ్జెక్టులు బోధిస్తున్నారు. పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు. పెంచిన విరమణ వయసు ప్రస్తుతం మూడేళ్లు పూర్తి కాగా, ఈనెల 28న ఉద్యోగ విరమణ పొందనున్నారు.

నా వంతుగా అభివృద్ధి చేశా

నా సొం